మును యేసుద్వారాను, అపొస్తలులద్వారాను బయల్పరచెను. బైబిలునందు ఆ ప్రత్యక్షత మనకున్నది. యేసైనను, అపొస్తలులైనను ఒక సిద్ధాంతమునుగాని ఆచారమునుగాని బోధింపని యెడల మనకును దానితో పనిలేదు. దేవుడు తన కుమారునిద్వారా మనతో మాట్లాడెను (హెబ్రీ 1:2). దేవుని కుమారుడు యేమి చెప్పుచున్నాడో తెలిసికొనుటయే దేవుని చిత్తమును తెలిసికొనుటకు మొదటి మెట్టగును.

---

## క్రైస్తవ్యము మతశాఖ సంబంధమైనది కాదు

—రేమండ్ ఎడ్మన్డ్ కెల్సీ.

నీ మతం ఏంటి, అని యే వ్యక్తయినా నన్ను ప్రశ్నిస్తే, నేను క్రైస్తవుడనని అతనికి జవాబిస్తాను. అయితే అతనికి సరైన జవాబీయకుండా తప్పించుకున్నానని అతడు భావిస్తాడు. క్రైస్తవుడు అను పదానికి యీ నాడు ఏలాంటి ఉపవర్గాలు లేకుండా ఉండుట కేవలం హాస్యాస్పదంగా తీసికోబడింది. "అవును నీవు క్రైస్తవుడవు అని నాకు తెలుసు, గాని యే రకం క్రైస్తవుడవు ?" అని ఆలాంటివారు ప్రశ్నిస్తూ ఉంటారు. "నేను యే రకం క్రైస్తవుడను కాను, గాని క్రొత్త నిబంధన కాలంలో ప్రజలు యేలాంటి క్రైస్తవులో అలాంటి క్రైస్తవుడనే" యని నేను వారికి తిరుగు జవాబిస్తాను. అవును, గాని "ఏ మతశాఖకు చెందావు ?" అని వారు మళ్ళా ప్రశ్నిస్తారు. "నేను యే మతశాఖకు చెందను" అని నేను వారి కిచ్చు జవాబై యుండును.

"అదేమి, నీవు తప్పకుండా యేదో మతశాఖకు సభ్యుడవై యుండాలి" అని వారంటారు. అయితే నేను వారి కిచ్చు జవాబు యిలా వుండును: "నా జీవితములో నేనెప్పుడు యే మతశాఖలోను చేరలేదు. నేనుమాత్రం క్రైస్తవుడను—కేవలం ప్రభువు సంఘ

సభ్యుడను. రక్షించబడాలంటే ఏంచేయాలో క్రొత్త నిబంధన చెప్పు తుంది. మరియు రక్షించబడిన వారిని ప్రభువు సంఘమునకు కలుపును (అపొ. కా. 2:42) అని కూడ యిది చెప్పుతుందని మీరు గమనిం చండి. నే నెప్పుడు ఏ సంఘములోను చేరలేదు. ఏ మతశాఖలో కూడ నేనెప్పుడు సభ్యుడను కాలేదు. సువార్తకు మాత్రం లోబడ్డాను, కాబట్టి ప్రభువు సంఘమునకు నన్ను చేర్చారు".

అపొస్తలుల కార్యములలో రక్షించబడిన సంఘటనలను చదివిన వ్యక్తి, అదే ప్రకారం యివి క్రొత్తని బంధనకాలంలో కూడా ఉన్నట్లు గ్రహిస్తాడు. ఆకాలంలో అవి అలా ఉంటే, యీ కాలంలో కూడ అవి అలాగే వుండాలి. క్రొత్త నిబంధన కాలంలో ఏ మనుష్యుడు యేదైన ఒక మతశాఖకు చేరినట్లు మనం చదువలేము. మతశాఖల సంగతి క్రొత్త నిబంధన లేఖకులకు తెలియదు. ఆనాడు వారు క్రైస్త వ్యాన్ని ఆచరించినట్లు యీ నాడు మనం ఆచరిస్తే, మనం కేవలం క్రైస్తవులమై, క్రొత్త నిబంధన సంఘ సభ్యులుగా యుంటాం, గాని యే ఒక మతశాఖకు చెంది యుండము. దీనిని బట్టి క్రైస్తవ మతం మతశాఖలకు సంబంధించి నట్టిది కాదని అర్థమగుచున్నది.

కొన్ని మతశాఖలు పరస్పర సహవాసం కలిగి వుంటే, యే మత శాఖగా ఉండకుండా వుండగలమని కొందరి భావన. సంఘము మత శాఖ లన్నిటితో కూడి యున్నదని ఆలాంటి వారి తలంపు. గాని సంఘం సమస్త మతశాఖల నుండి వేరై, ప్రత్యేకంగా వుండాలి. దీని సంబంధం మతశాఖలతో పరస్పర సహవాసము "కలదు" అను మాటతో వివరించుట కంటె, సహవాసము "లేదు" అను మాటతో వివరించవలెను. సమస్త మతశాఖల నుండి ప్రభువు సంఘ సభ్యులు దూరంగా ఉండాలని దీని యర్థం. ఇదే నేను క్రీస్తుసంఘాలు చేయు విజ్ఞాపన.

ప్రజలు సువార్త విని, విశ్వసించి, వారి పాపాల నుండి మళ్ళి పోయి, పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందితే, వారే మత శాఖకు చెందుతారు? తప్పకుండ ఏ మతశాఖకు చెందరు. వీరు సమాజముగా ఏర్పడి క్రైస్తవులుగా దేవుని ఆరాధించుటకు నిశ్చయించుకుంటే, వారింకనూ యే మతశాఖగా కూడా కాలేదు. వీరే ఒక మతశాఖగా అయితే క్రొత్త నిబంధన కాలంలోని ప్రజలు కూడ మతశాఖస్తులే. అయితే పేతురు, పౌలు మిగిలిన క్రొత్త నిబంధనకాలపు వ్యక్తులు మతశాఖల సభ్యులై యుండిరని యెవరు చెప్పినట్టు నేను విన లేదు. వారు మతశాఖ సభ్యులు కానప్పుడు, మనం వారిని వెంబడిస్తే, మనం కూడ మతశాఖ సభ్యులం కాము.

ఏ మానవుడు మతశాఖల పేరు పెట్టుకోవాలని మా కోరిక కాదు, గాని అతడు క్రైస్తవుడను పేరును మాత్రం పెట్టుకోవాలని మా కోరిక. బైబిలును గాకుండా యితర మానవ నియమావళులను అనుసరించమని మా కోరిక కాదు. మరియు నీవు యేదో నొక మత శాఖలో చేరవలెనని కూడ నేము కోరుటలేదు. కాని నీవు సువార్తకు విధేయుడవై ప్రభువుచేత ఆయన సంఘానికి చేర్చబడవలెనని మాత్రం మా కోరిక. నీవు క్రైస్తవుడుగా ఉండగలవు. క్రొత్త నిబంధన కాలంలో క్రైస్తవుడగుటకు ఏమి చేయవలసి యుండెనో అవే నేడును నిన్ను క్రైస్తవునిగా చేయగలవు. క్రొత్త నిబంధన కాలంలో క్రీస్తు సంఘంగా ఉండడానికి ఏమి కావలసి యుండెనో అవే నేడును క్రీస్తు సంఘంగా ఉండుటకు కావలసి యున్నవి.

# పునరుత్థానము - రక్షణ

**( *The Resurrection and Salvation* )**

—టామ్ హాలండ్

పునరుత్థాన అధ్యాయమగు 1 కొరింథీ 15 ను మనము చదివిన యెడల క్రీస్తు పునరుత్థానమునకును మానవుని రక్షణకును గల సంబంధమును తెలిసికొనగలము. మృతులలో నుండి యేసుక్రీస్తు లేచుటలో ఆయన దైవత్వాన్ని పరలోకము మనకు ప్రకటించినది. "యేసుక్రీస్తు మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగా ప్రభావముతో నిరూపింపబడెను" (రోమా 1:7). అతిబలవంతుడైన మరణముపై మన ప్రభువు తనకు గల శక్తిని నిరూపించెను.

దైవావేశ లేఖకులు క్రీస్తు మరణమును గూర్చి యెక్కువ సమయమును వెచ్చించిరి. సిలువయందు మాత్రమే అతిశయించిన పౌలు తాను సిలువ వేయబడిన క్రీస్తునే ప్రకటించెననియు, తాను ప్రకటించు వర్తమానమునకు క్రీస్తుయొక్క మరణమే ఆధారమనియు వక్కాణించెను (1 కొరింథీ 1:23; 2:1-2). అయితే అతడు ప్రకటించు రక్షణ సువార్తలో క్రీస్తుయొక్క మరణమేగాక ఆయన పునరుత్థానము కూడ ఇమిడి యున్నదని అతడు బోధించెను (1 కొరింథీ 15:20).

క్రీస్తుయొక్క పునరుత్థానము క్రైస్తవుడు కూడ మృతులలో నుండి లేపబడునని చేయబడిన వాగ్దానము: "ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడి యున్నాడు" (1 కొరింథీ 15:20). క్రీస్తుయొక్క పునరుత్థానమును, మన పునరుత్థానమును నిరాకరించుట నాస్తికత్వ మగును. మానవుని రక్షించు దేవుని పథకములో ఆత్మీయ మరణము నుండి విమోచన మాత్రమే గాక (ఎఫెసీ 2:1, 2) భౌతిక మరణము నుండి శరీరము యొక్క విమోచన కూడ ఇమిడి యున్నది (రోమా 8:23).

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit [https://christian-growth.com](https://christian-growth.com)*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.